ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వనస్థలిపురం: వనస్థలిపురం హుడా కాలనీ ఫేజ్‌–2లోని పోచమ్మ తల్లి దేవాయంలో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యావచనం, అంకురార్పణ, రక్షాబంధనం, రుద్రహవనం నక్షత్ర, నవగ్రహ, మూల మంతప ఆరాధన, జలాధివాసం తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గాండ్ల ఆనంద్‌ రాజ్, ఆలయ అధ్యక్షుడు ఎస్‌.రాములు, కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ధ్వజస్తంభ దాతలు భవానీ రాజశేఖర్, విజయ, భవానీ ప్రమోద్‌కుమార్, అనిత పాల్గొన్నారు.

పరామర్శ


అజీత్‌ రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తలసాని

మలక్‌పేట: మాజీ మంత్రి, సనత్‌నగర్‌ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ శనివారం బీఆర్‌ఎస్‌ మలక్‌పేట ఇన్‌చార్జి తీగల అజీత్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్‌ తీగల సునరితారెడ్డి దంపతులను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో వారిపెద్ద కుమారుడు కనిష్కరెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం మూసారం బాగ్‌ డివిజన్‌ సలీంనగర్‌లోని నివాసంలో వారిని కలిసి పరామర్శించారు. మాజీ కార్పొరేటర్లు సామ ప్రభాకర్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ నాయకులు ఆజంఅలీ, నర్సింగ్, నరేష్, పరామర్శించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం


రక్తదాన శిబిరంలో పాల్గొన్న కొత్తపేట కార్పొరేటర్‌

నాగోలు: రక్తదానం ప్రాణదానంతో సమానమని కార్పొరేటర్‌ నాయికోటి పవన్‌ కుమార్‌ అన్నారు. నాగోలులో పద్మపూజిత ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కార్పొరేటర్‌ పాల్గొని రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్‌ కరీం, సుందర్‌ నారాయణ, తోట మహేందర్‌ యాదవ్, కొత్త తిరుమల, వెంకట్‌ రెడ్డి పాల్గొన్నారు.

పాతబస్తీ నుంచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

చార్మినార్‌: ఎమ్మెల్యే కోటాలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు పాతబస్తీ నుంచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకుడు కె.వెంకటేష్‌ టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్‌ కుమార్‌గౌడ్‌ను కోరారు. ఈ మేరకు శనివారం గాంధీభవన్‌లో మహేష్‌ కుమార్‌ గౌడ్‌ను వెంకటేష్‌ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వెంకటేష్‌ మాట్లాడుతూ.. పాతబస్తీలో ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్‌ పార్టీకి సేవలు అందిస్తున్న తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని అన్నారు.

మహిళలు, బాలికలపై హింసను అరికట్టాలి


నిరసన ప్రదర్శనలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు, మహిళలు

సంతోష్‌నగర్‌: అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌ సౌత్‌ జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం సంతోష్‌నగర్‌లో ప్రదర్శన, సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సీఐటీయూ శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్‌ ఎస్‌.వి.రామ, సీఐటీయూ మాజీ రాష్ట్ర కోశాధికారి ఎండీ అబ్బాస్‌ హాజరై ప్రసంగించారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలని.. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రావణ్‌ కుమార్, జిల్లా అధ్యక్షురాలు మీనా, కిషన్, కోటయ్య, జంగయ్య, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి శశికళ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాలు నాయక్, ఆవాజ్‌ జిల్లా కార్యదర్శి అబ్దుల్‌ సత్తార్, రాజ్‌ కుమార్, ప్రసాద్, రామ్‌ కుమార్, ప్రమీళ, కవిత తదితరులు పాల్గొన్నారు.

వనితా వందనం

మహిళలు ఆర్థికంగా ఎదిగితే దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలను సన్మానించారు. వివిధ కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి మహిళ అధ్యాపకులు, సిబ్బందిని సత్కరించారు. పలు ప్రాంతాల్లో మహిళ కార్మికులకు చీరలు అందజేసి సన్మానించారు.

–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


మహిళలను సన్మానిస్తున్న డాక్టర్‌ రామచంద్రరావు


కొత్తపేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న అనితా దయాకర్‌రెడ్డి


పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన కోట్ల శ్రీనివాస్‌


మహాత్మాగాంధీ న్యాయ కళాశాలలో


మలక్‌పేట సెయింట్‌ జేవీయర్స్‌ హైస్కూల్లో..


శ్రీ వివేకానంద విద్యా వికాస్‌ కేంద్రంలో మహిళ దినోత్సవం



దిల్‌సుఖ్‌నగర్‌ అనిబీసెంట్‌ ఉమెన్స్‌ డిగ్రీ కాలేజ్‌లో..


న్యూ నాగోలు కాలనీలో..


ఎల్‌బీనగర్‌లో శ్రీచైతన్య జూనియర్‌ కళాశాలలో కేక్‌కట్‌ చేసున్న ప్రిన్సిపాల్‌ రూపా, డీన్‌ ఆదిరెడ్డి


కొత్తపేటలో మహిళలకు చీరలు అందజేస్తున్న కార్పొరేటర్‌ పవన్‌కుమార్‌


మహిళా సిబ్బందిని సత్కరిస్తున్న సరూర్‌నగర్‌ ఇన్‌స్పెక్టర్‌ సైదిరెడ్డి


వనస్థలిపురంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న హ్యూమన్‌ రైట్స్‌ ఆర్గనైజేషన్‌ ఆల్‌ ఇండియా ప్రతినిధులు


హస్తినాపురం సత్యదేవ్‌ ఎన్‌క్లేవ్‌ పార్కులో పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న క్లబ్‌ ప్రతినిధులు


రాక్‌టౌన్‌కాలనీ కమ్యూనిటీహాల్‌ వద్ద..


శ్రీసాయినగర్‌కాలనీలోని దుర్గాదేవి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న మహిళలు


శారదానగర్‌లో పారిశుద్ధ్య మహిళా సిబ్బందిని సత్కరిస్తున్న కార్పొరేటర్‌ నవజీవన్‌రెడ్డి

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్‌: సరూర్‌నగర్‌/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు..
టమాటా రూ.13, వంకాయ రూ.18, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.28, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్‌ రూ.18, క్యాబేజీ రూ.08, క్యారెట్‌ రూ.15, దొండ రూ.45, ఆలుగడ్డ రూ.21, ఉల్లిగడ్డ రూ.34, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ09, పొట్లకాయ రూ.15, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.40, చామగడ్డ రూ.55, మునగ రూ.55, కందగడ్డ రూ.70, బీట్‌రూట్‌ రూ.15, కీర రూ.23, బీన్స్‌ రూ.45, క్యాప్సికమ్‌ రూ.31.
ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

చాదర్‌ఘాట్‌: ఆస్తిపన్ను చెల్లింపు విషయంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వన్‌టైం సెటిల్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట సర్కిల్‌–6 డీసీ జయంత్‌ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటీఎస్‌ ద్వారా పాత బకాయిల ఉన్న వడ్డీపై 90 శాతం రాయితీ పొందవచ్చన్నారు. ఈ నెల 31లోపు ఆస్తిపన్ను చెల్లించి లబ్ధి పొందాలన్నారు.

పవిత్ర గ్రంథంతో విడదీయరాని బంధం



సాక్షి, సిటీబ్యూరో: పవిత్ర గ్రంథం ఖురాన్‌తో ఇహలోకం, పరలోకం ముడిపడి విడదీయరాని బంధంగా ఉందని హైదరాబాద్‌ అరబిక్‌ స్టడీస్‌ డైరెక్టర్‌ ముఫ్తీ సయ్యద్‌ అసిఫుద్దీన్‌ నద్వీ ఖాస్మీ అన్నారు. అరబిక్‌ భాషా సంస్థ 20వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..ఖురాన్‌ను మార్గదర్శక గ్రంథంగా గుర్తించడంపై ఉద్ఘాటించారు. పవిత్ర గ్రంథాన్ని కేవలం చదవడమే కాకుండా అర్థం చేసుకొని ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా నాలుగేళ్ల ఆన్‌లైన్‌ తఫ్సీర్‌ కోర్సు పూర్తి చేసిన 150 మంది విద్యార్థులకు, ఏడాది ఆన్‌లైన్‌ అరబిక్‌ కోర్సు 80 మంది గ్రాడ్యుయేట్లకు షరీఉద్దీన్‌ ముహమ్మద్‌ అబ్దుల్‌ ఖాదిర్‌ సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం 'సప్లికేషన్‌ ఫర్‌ ఫాస్టింగ్‌'ఆంగ్ల–రోమన్‌ వెర్షన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మౌలానా అహ్మద్‌ అబ్దుల్‌ రవూఫ్‌ ఖాస్మీ, అయూబ్‌ బుఖారీ, జాఫర్‌ అలీ ఖాన్, ఇనామ్‌ అహ్మద్, షాలేష్‌ ముఖీముద్దీన్, ఫిర్దౌస్‌ అలీ షాదాబ్‌ అబ్దుల్‌ రెహమాన్‌ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కల్చరల్‌ ఫెస్ట్‌

హయత్‌నగర్‌: హయత్‌నగర్‌లోని మెగాసిటీ పాఠశాలలో శనివారం జరిగిన కల్చరల్‌ ఫెస్ట్‌ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్‌ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి, పీవీ రావు, అసిస్టెంట్‌ డైరెక్టర్‌ స్వాతి, ప్రిన్సిపల్‌ వాసు వైస్‌ ప్రిన్సిపల్‌ స్వాతి, ఇన్‌చార్జి వెంకట నారాయణ, నర్సింహా పాల్గొన్నారు.



వివిధ వేషధారణలో విద్యార్థులు

దశలవారీగా సమస్యలకు పరిష్కారం

మన్సూరాబాద్‌: మహిళలు ఆర్థికంగా ఎదిగితే దేశం అభివృద్ధి పథంలో ఉంటుందని ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్‌ డివిజన్‌ హయత్‌నగర్‌ పరిధి బాలాజీనగర్‌కాలనీలో నూతనంగా ఏర్పాటైన మహిళా సంక్షేమ భవనాన్ని ఆయన కార్పొరేటర్‌ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలోని అసంపూర్తి డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయించి పూర్తి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని దీర్ఘకాలిక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు అనంతరం సీసీ రోడ్ల పనులు చేపడుతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్‌ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, కాలనీవాసులు కొండారెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌గౌడ్, పరుశరాం, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.


మహిళా భవన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

రెడీ టు సర్వ్‌ ఫౌండేషన్‌ చేస్తున్న అభినందనీయం..

వనస్థలిపురం: అనారోగ్యం బారిన పడిన వారి కోసం వనస్థలిపురంలోని రెడీ టు సర్వ్‌ ఫౌండేషన్‌ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం వనస్థలిపురంలోని రెడీ టు సర్వ్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలోని ఫ్రీ ఓల్డేజ్‌ హోంలో నిర్వహించిన వైద్య పరికరాల ప్రారంభోత్సవంకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్‌ చైర్మన్‌ పెద్ది శంకర్‌గౌడ్, నాయకులు చంద్రశేఖర్‌ రెడ్డి, శివ నేత, విజయ్‌భాస్కర్, భాస్కర్‌సాగర్, సంపత్, నాగమోహన్, శ్రీదేవి, శంకర్, విజయ్‌ నేత, ప్రకాష్, విక్రమ్, గణేష్, వినోద్, చరణ్, నవీన్, లింగ, దత్త పాల్గొన్నారు.

లోగో ఆవిష్కరణ..

లింగోజిగూడ: సరూర్‌నగర్‌ మినీ ట్యాంక్‌ బండ్‌పై ఉన్న ప్రియదర్శిని పార్క్‌ ముందు ఏర్పాటు చేసిన ఐలవ్‌ లింగోజిగూడ లోగోని శనివారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్‌ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భవిష్యత్‌లో అన్ని డివిజన్లలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ సేవా ఇస్లావత్, మాజీ కార్పొరేటర్‌ భవాని ప్రవీణ్, నాయకులు వర ప్రసాద్‌రెడ్డి, తిలక్‌ రావు, నాయకులు శ్రీదర్‌గౌడ్, ప్రవీణ్, ప్రవీణ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

నాగోలు: విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయవచ్చని నాగోలు సీఐ సూర్యనాయక్‌ అన్నారు. నాగోలు డివిజన్‌ జైపురికాలనీలోని సెయింట్‌ జాన్స్‌ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన విజ్ఞాన్‌ మేళా– 2025 విద్యా విజ్ఞానిక ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో అన్ని రకాల పరిజ్ఞానాన్ని పెంపొందించాలన్నారు. 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్‌ రాంరెడ్డి, వైస్‌ ప్రిన్సిపాల్‌ మమత, ఇన్‌చార్జి పాషా పాల్గొన్నారు.


వైజ్ఞానిక ప్రదర్శనను పరిశీలిస్తున్న సూర్యనాయక్‌

నెహ్రూ ఆర్ట్‌ గ్యాలరీలో చిత్ర ప్రదర్శన

విజయనగర్‌కాలనీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాసబ్‌ట్యాంక్‌ జవహర్‌లాల్‌ నెహ్రూ ఆర్కిటెక్చర్‌ అండ్‌ ఫైనార్ట్స్‌ యూనివర్సిటీ ప్రాంగణంలోని నెహ్రూ ఆర్ట్‌ గ్యాలరీలో శనివారం సిరి శక్తి పేరిట చిత్ర ప్రదర్శనలు ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఫైనార్ట్స్‌ కళాశాల ప్రిన్సిపల్‌ ప్రొఫెసర్‌ ఎంల్‌ ఆనంద్‌రావు, యూనివర్సిటీ విశ్రాంత వైస్‌ ఛాన్సలర్‌ ప్రొఫెసర్‌ పేర్వారం పద్మావతి, ప్రముఖ కళాకారుడు రమణారెడ్డి మాట్లాడుతూ..ఎగ్జిబిషన్‌లో కొలువైన ప్రతి చిత్రంలో జీవం ఉట్టిపడుతుందని కొనియాడారు. ఈ ప్రదర్శనను ఈ నెల 15వ తేదీ వరకు తిలకించవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇంద్రజాలికుడు చొక్కాపు వెంకటరమణ, గుర్రం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



రంజాన్‌ మాసంలో పేదలను ఆదుకోవాలి

చార్మినార్‌: రంజాన్‌ మాసంలో పేదలను ఆదుకోవాలని మజ్లిస్‌ బచావ్‌ తహ్రీక్‌(ఎంబీటీ) పార్టీ అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్‌ అంజదుల్లాఖాన్‌ అన్నారు. చంచల్‌గూడలోని దారుల్‌ ఆమన్‌ క్యాంప్‌లో యాకుత్‌పురా శాసన సభ నియోజకవర్గంలోని పలు బస్తీలకు చెందిన ఆటో డ్రైవర్లకు రంజాన్‌ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి తాము అందరి కన్నా ముందున్నామన్నారు. ఇప్పటికే పలు బస్తీలకు చెందిన పేద మహిళలకు సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు.

అధ్వాన రోడ్లతో అవస్థలు

బడంగ్‌పేట్‌: వాటర్‌ పైపులైన్‌ల కోసం ప్రధాన రోడ్లను రెండేళ్ల క్రితం తవ్వి ఇప్పటిదాకా మరమ్మతులు చేయకుండా వదిలేయడం సరికాదని కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకుడు, 24వ డివిజన్‌ అధ్యక్షుడు నవారు మల్లారెడ్డి కార్పొరేషన్‌ అధికారులను ప్రశ్నిస్తున్నారు. గుంతల రోడ్లను నవారు మల్లారెడ్డి కాలనీవాసులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్‌ పరిధిలోని 24వ డివిజన్‌ అల్మాస్‌గూడ శివాలయం నుంచి శ్రీశ్రీ హోమ్స్‌ వరకు అలాగే విశాఖనగర్‌ నుంచి జయశంకర్‌ కాలనీ వరకు చక్కగా ఉన్న రోడ్లు మెట్రో వాటర్‌ పైపులైన్‌ల కోసం తవ్వి రెండేళ్లుగా రోడ్డు వేయకుండా గాలికి వదిలివేయడంతో రోజురోజుకు గుంతలు పెరిగి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుమ్ము, దూళితో కాలనీవాసులు ఏళ్ల తరబడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు. ఇంజనీరింగ్‌ అధికారుల నిర్లక్ష్యం మూలంగా కాలనీవాసులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. కమిషనర్‌ పట్టించుకొని రోడ్డు పనులు మొదలుపెట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.


రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

వీక్షిత్‌ భారత్‌ యూత్‌ పార్లమెంట్‌ – 2025 పోస్టర్‌ ఆవిష్కరణ

ఉప్పల్‌: ఉప్పల్‌ లిటిల్‌ ఫ్లవర్‌ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులతో కలిసి వీక్షిత్‌ భారత్‌ యూత్‌ పార్లమెంట్‌ – 2025 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ.. 18 నుంచి 25 ఏళ్ల యువతను పరిపాలన, నాయకత్వంలో నిమగ్నం చేయడమే లక్ష్యమన్నారు. మై భారత్‌ పోర్టల్‌ ద్వారా దేశ నిర్మాణంపై ఒక నిముషం నిడివి గల వీడియోను సమర్పించమని విద్యార్థులను ప్రోత్సహించమన్నారు. వీడియో సమర్పణ మార్చి16 లోగా పంపాలని కోరారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రోగ్రామ్‌ కో– ఆర్డినేటర్‌ విద్యాసాగర్, ఎన్‌ఎస్‌ఎస్‌ జిల్లా యువజన అధికారి ఇనయ్య, కళాశాల ప్రిన్సిపాల్‌ జయంతి రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న లిటిల్‌ ఫ్లవర్‌ డిగ్రీ కళాశాల

అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి



గౌలిపురా: అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..హరిబౌలి గజానంద్‌ వ్యాయామశాల సమీపంలో 55 ఏళ్ల ఓ వ్యక్తి పండ్ల వ్యాపారం నిర్వహిస్తూ ఫుట్‌పాత్‌పై ఉండేవాడు. 20 రోజులుగా అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్నాడు. ఈ నెల 6న అతను కదలకుండా ఉన్నాడని తోటి పండ్ల విక్రేత స్థానిక మెడికల్‌ షాపు నిర్వాహకుడు చంద్రశేఖర్‌ తెలిపాడు. ఆయన రాత్రి 9 గంటల సమయంలో అతడిని లేపేందుకు ప్రయత్నించగా స్పందన లేకుండా పోయింది. ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు, 108 సిబ్బంది ఆ వ్యక్తిని పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా గుర్తు తెలియని వ్యక్తి పేరు లక్ష్మణ్‌గా స్థానికులు చెబుతున్నట్లు పోలీసులు తెలిపారు.